# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# యాదాద్రి భువనగిరి

శుక్రవారం 5 జనవరి 2024
FRIDAY, JANUARY 5, 2024

YADADRI BHUVANAGIRI

పేజీలు PAGES : 8




భువనగిరి మండలం బీఎన్ తిమ్మాపూర్ గ్రామం

# బస్వాపూర్‌కు నిధులిచ్చేనా?

## నృసింహసాగర్‌కు నిధుల కోసం నిర్వాసితుల నిరీక్షణ

- డబ్బులు వస్తేనే బాధితులకు పునరావాస చెల్లింపులు
- పరిహారం ఇస్తేనే ఖాళీ చేస్తామంటున్న నిర్వాసితులు
- ఇటీవల ప్రజాభవన్‌లో సీఎంకు వినతి పత్రం అందజేత
- రూ.150 కోట్లు కావాలని గతంలోనే ప్రతిపాదనలు
- 11.39టీఎంసీల సామర్థ్యంతో ప్రాజెక్ట్ నిర్మాణం
- 90 శాతం రిజర్వాయర్ పనులు పూర్తి
- నిర్మాణం పూర్తయితే 2.50లక్షల ఎకరాలకు కాళేశ్వరం జలాలు

కరువును తరిమి కొట్టేందుకు కేసీఆర్ ప్రభుత్వం రూ.1652.26 కోట్లతో బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణం చేపట్టింది. రిజర్వాయర్ నిర్మాణ పనులు ఇప్పటికే 90 శాతం పూర్తయ్యాయి. నీటిని నిల్వ చేయాలంటే బీఎన్ తిమ్మాపూర్ గ్రామాన్ని అక్కడి నుంచి తరలించాల్సి ఉన్నది. ఈ క్రమంలో తమ భూములకు నష్టపరిహారం, పునరావాసం కల్పిస్తేనే ఖాళీ చేస్తామని ఆ గ్రామస్తులు పట్టుబడుతున్నారు. నిర్వాసితుల కోసం రూ.150 కోట్లు అవసరమని అధికారులు చెబుతున్నారు. అవి వస్తేనే మిగతా పనులు వేగవంతం కానున్నాయి. కొత్త ప్రభుత్వం కొలువుదీరడంతో ఆ నిధులను విడుదల చేయాలని నిర్వాసితులు కోరుతున్నారు. ఇటీవల ప్రజా భవన్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సైతం అందించారు. కాగా, 11.39 టీఎంసీల సామర్థ్యంతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్ పూర్తయితే ఆలేరు, భువనగిరి, మునుగోడు, నకిరేకల్ నియోజకవర్గాల్లోని 2.50లక్షల ఎకరాలకు కాళేశ్వరం జలాలు అందనున్నాయి.

– యాదాద్రి భువనగిరి, జవవరి 4 (నమస్తే తెలంగాణ)

మధ్య పేజీల్లో..



కుందూరు జానారెడ్డి



కోమటిరెడ్డి లక్ష్మి



కుందూరు రఘువీర్‌రెడ్డి



కోమటిరెడ్డి సూర్యపవన్‌రెడ్డి



5లో..

లోక్‌సభ ఎన్నికలే లక్ష్యంగా అడుగులు

# కాంగ్రెస్‌లో ఫ్యామిలీ పాలిటిక్స్

- నల్లగొండ స్థానంపై జానా కుటుంబం కన్ను
- భువనగిరి సీటుపై కోమటిరెడ్డి కుటుంబం పట్టు
- ఇతర ఆశావహుల్లో తీవ్ర అసంతృప్తి
- ఆసక్తికరంగా మారిన కాంగ్రెస్ ఇంటి పోరు

ముందున్న లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో నల్లగొండ కాంగ్రెస్ పార్టీలో కుటుంబ రాజకీయాలు రక్తి కట్టిస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన విజయంతో ఉత్సాహంలో ఉన్న సీనియర్లు ఇదే సరైన సమయమని భావిస్తూ తమ వారసులను బరిలోకి దింపేందుకు పావులు కదుపుతున్నారు. నల్లగొండ స్థానంపై మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి కుటుంబం కన్నేయగా.. భువనగిరి లోక్‌సభ స్థానంపై కోమటిరెడ్డి కుటుంబం దృష్టి సారించింది. ఇప్పటికే ఐదు అసెంబ్లీ స్థానాలు మూడు కుటుంబాల చేతుల్లో ఉండగా.. తాజాగా రెండు లోక్‌సభ సీట్లపై రెండు కుటుంబాల నుంచే బరిలోకి దిగే యోచన చేస్తుండడంపై ఇతర ఆశావహుల్లో తీవ్ర అసంతృప్తి కనిపిస్తున్నది. ఇన్నాళ్లూ కేసీఆర్ కుటుంబంపై విమర్శలు చేస్తూ వచ్చిన ఈ పెద్దలే.. ఇప్పుడు తమ కుటుంబ సభ్యులను ఎలా తెరపైకి తెస్తారని ప్రశ్నిస్తున్నారు. దీంతో లోక్‌సభ ఎన్నికల ముంగిట కాంగ్రెస్ పార్టీలో మొదలైన ఇంటి పోరు ఆసక్తికరంగా మారుతున్నది.

– నల్లగొండ ప్రతినిధి, జనవరి 4 (నమస్తే తెలంగాణ)

# బాలల రక్షణే లక్ష్యంగా..

## ఆపరేషన్ స్మైల్ - 10 షురూ.. నెలాఖరు వరకు నిర్వహణ

- పోలీస్, విద్య, మహిళా శిశు సంక్షేమ, రెవెన్యూ శాఖలు, స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో కార్యాచరణ
- జిల్లాను మూడు డివిజన్లుగా విభజించి ఆపరేషన్
- ఇప్పటికే 63 మంది యజమానులపై కేసులు
- ఏడేండ్లలో 582 మంది చిన్నారులకు విముక్తి

5లో..



'ఆపరేషన్ స్మైల్-10' లో భాగంగా చౌటుప్పల్‌లో ఓ దుకాణంలో తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

బాలబాలికల రక్షణే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతి ఏటా చేపడుతున్న ఆపరేషన్ స్మైల్ ఈ నెల 1న ప్రారంభమైంది. పనుల్లో మగ్గుతున్న బాల కార్మికులకు విముక్తి కల్పించడం, తప్పిపోయిన చిన్నారులను సొంతగూటికి చేర్చడం, చదువు మధ్యలో మానేసిన వారిని బడిలో చేర్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. పోలీస్, విద్య, మహిళా శిశు సంక్షేమ, రెవెన్యూ శాఖలు, స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జిల్లాను మూడు డివిజన్లుగా విభజించి ఈ ఆపరేషన్ చేపడుతున్నారు. ఇప్పటి వరకు 14ఏండ్లలోపు పిల్లలను హోటళ్లు, బేకరీలు, చిన్న పరిశ్రమల్లో పని చేయిస్తున్న 63 మంది యజమానులపై కేసులు నమోదు చేశారు. జిల్లాలో ఏడేండ్లలో ఆపరేషన్ స్మైల్ ద్వారా 582 మంది బాలబాలికలకు విముక్తి కల్పించారు.

– యాదగిరిగుట్ట, జనవరి 4

# 6న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల

- కలెక్టర్ హనుమంతు కే.జెండగే

భువనగిరి అర్బన్, జనవరి 4 : కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ సమ్మరీ రివిజన్ –2024 ప్రకారం ఈ నెల 6న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేయనున్నట్లు కలెక్టర్ హనుమంతు కే.జెండగే తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో వివిధ రాజకీయ

– మిగతా 8లో...



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతు కే.జెండగే